క్లుప్తంగా

మియాపూర్ నుంచి నిర్మల్‌కు బస్సు

నిర్మల్‌టౌన్: హైదరాబాద్‌లోని మియాపూర్ ను ంచి నిర్మల్‌కు ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పండరి బుధ వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు మధ్యాహ్నం 3 గంటలకు మియాపూర్ నుం చి బయలుదేరుతుందని పేర్కొన్నారు. ఈ అ వకాశం ప్రయాణికులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

గ్రామదేవతలకు బోనాలు


బోనాలతో వెళ్తున్న భక్తులు

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని కుర్మే వాడలో బుధవారం దుర్గాదేవి ఉత్సవ సమితి భక్తులు బోనాలను గ్రామదేవతలకు నైవేద్యం గా సమర్పించారు. బోనాలు ఎత్తుకొని మం గళహారతులతో వెళ్లి మొక్కులు చెల్లించుకు న్నారు. పంటలు, గ్రామస్తులు బాగుండాలని మొక్కుకున్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక


కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

ఖానాపూర్: మండలంలోని కాంగ్రెస్ పార్టీ బాదనకుర్తి గ్రామకమిటీ నూతన కార్యవర్గా న్ని బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్య క్షుడిగా అత్తినపల్లి సాగర్, ఉపాధ్యక్షుడిగా బొ డ్డు నర్సయ్య, యూత్ గ్రామకమిటీ అధ్యక్షుడి గా ఎనుగంటి హరిప్రసాద్‌ను పార్టీ సీనియర్ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దొంతుల గంగరాజం, కొండ భూమశంకర్, లక్ష్మీరాజం, గుడాల రాజన్న, గంగారెడ్డి, శంక ర్, స్వామి తదితరులు ఉన్నారు.

వ్యాక్సిన్లు వేయించాలి

ఖానాపూర్: వైద్యసిబ్బంది సూచనలతో చి న్నారులకు తప్పనిసరిగా వ్యాక్సిన్లు వేయించా లని సీహెచ్‌వో మీరాబాయి అన్నారు. ఖా నాపూర్ పట్టణంలోని శివాజీనగర్ అంగన్‌వా డీ కేంద్రంలో బుధవారం వ్యాక్సినేషన్ కా ర్యక్రమం నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్ నారాయణ, ఏఎన్‌ఎం పద్మ, ఆశవర్కర్ సుప్రియ, టీచర్ వరలక్ష్మి ఉన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన


విద్యార్థులతో పట్టణ ఎస్సై శ్రావణి, సిబ్బంది

నిర్మల్‌టౌన్: విద్యార్థులు సైబర్ మోసాల బా రిన పడకుండా టెక్నాలజీపై అవగాహన పెం చుకోవాలని పట్టణ ఎస్సై శ్రావణి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని అల్ఫోర్స్ బా లికల జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయని పేర్కొ న్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోలీ సులు పాల్గొన్నారు.

ఉత్తమ రైతుకు పురస్కారం


పురస్కారంతో సాయినాథ్

తానూరు: మండలంలోని బోంద్రట్ గ్రామా నికి చెందిన రైతు సిందే సాయినాథ్ ఉత్తమ రైతు పురస్కారం అందుకున్నాడు. బుధ వారం నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని మం జీరా ఫంక్షన్ హాల్‌లో లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని చైర్మన్ ఘట్టమనేని బాబురావు చేతుల మీదుగా పురస్కారం స్వీకరించాడు. అమర్‌నాథ్, బసవేశ్వరరావు తదితరు లున్నారు. ఈ సందర్భంగా సాయినాథ్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

అలరించిన నృత్యం


నృత్యం చేస్తున్న చిన్నారులు

బాసర: బాసరలోనిశ్రీ జ్ఞాన సరస్వతి అమ్మ వారి క్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన సిద్ధార్థ కళా నిలయం ఆధ్వ ర్యంలో దక్షిత మనోజ, స్వర్ణ, ఒమీషా ఆంధ్ర నాటక పేరిణి భరతనాట్యం, కూచిపూడి నృ త్యాలు చేసి అలరించారు. అమ్మవారి దర్శ నానికి వచ్చే భక్తులు ఆసక్తిగా తిలకించారు.

సారంగాపూర్ మండలంలోని గొడిసెర గ్రామానికి చెం దిన లక్ష్మి అనే గర్భిణి 2023లో పురిటి నొప్పులతో నిర్మల్ లోని ఓ ఆసుపత్రికి ఆటోలో బయలుదేరింది. వర్షాలు కురిసి వరద పోటెత్తడంతో గొడిసెర సమీపంలోని లోలెవల్ వంతెన మునిగిపోయింది. దీంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపో యాయి. పురిటి నొప్పులు ఎక్కువై లక్ష్మి ఆటోలోనే ప్రసవిం చింది. అదృష్టవశాత్తు తల్లీబిడ్డ బతికి బయటపడ్డారు.

జిల్లాకేంద్రానికి చెందిన ఓ యువకుడు సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలోని తమ బంధువు ఇంటికి వెళ్లి తిరిగి నిర్మల్‌కు వెళ్తుండ గా బైక్ అదుపుతప్పి కిందపడటంతో గాయాలయ్యాయి. వర్షానికి లోలెవెల్ వంతెనపై వరద ప్రవహించడంతో సదరు యువకుడిని స్థానికులు ఆసుప త్రికి తరలించేందుకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎలాగోలా బైక్‌పై యువకుడిని ఆలూరు నుంచి చించోలి(బి) మీదుగా నిర్మల్ ఆసుపత్రికి తర లించి చికిత్స అందించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.

వరదొస్తే రాకపోకలు బంద్

- చిన్నవర్షాలకే మునుగుతున్న లోలెవల్ వంతెనలు
- ఏళ్లుగా తిప్పలు పడుతున్న జనం
- హైలెవల్ వంతెనలు నిర్మించాలని వేడుకోలు


ఆలూరు-బోరిగాం గ్రామాల మధ్యలో నేటికీ లోలెవెల్ వంతెనపై ప్రవాహం

సారంగాపూర్: చిన్నపాటి వర్షం కురిసినా మండలం లోని గ్రామాల్లో లోలెవల్ వంతెనలు వరద ఉధృ తికి మునిగిపోతున్నాయి. దీంతో రాకపోకలకు ఏళ్లు గా ఇబ్బంది పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజ లు వాపోతున్నారు. వర్షాలు కురిసినప్పుడు చెరు వుల నుంచి వచ్చే వరదతో లోలెవల్ వంతెనల వద్ద వాహనాలు నిలిచిపోవాల్సిందే. వరద ప్రవాహం తగ్గేవరకు గంటల తరబడి వేచిఉండాల్సిందే. ఆసు పత్రి అత్యవసర పనుల నిమిత్తం వెళ్లాలంటే అవస్థ లు పడాల్సిందే. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి లోలెవల్ వంతెనలు ఉన్న చోట హైలెవల్ వంతెనలు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మండలంలో ఐదు చోట్ల..

సారంగాపూర్ మండలంలో ఐదు చోట్ల లోలెవల్ వంతెనలు ప్రమాదకరంగా మారాయి. ఆలూరు-వెంగ్వాపేట్, ఆలూరు- బోరిగాం, బోరిగాం-యాకర్‌పెల్లి, బోరిగాం- గొడిసెర, కంకెట- వైకుం ఠపూర్ గ్రామాల మధ్య ఐదు లోవెల్ వంతెనలు ప్రమాదకరంగా మారాయి.

ఇబ్బందుల మధ్య ప్రయాణం..

పాలకులు, అధికారులు మారినా మా తిప్పలు తగ్గడం లేదని ప్రజలు వాపోతున్నారు. కొందరు కష్టమైనా లోలెవల్ వంతెనలపై నుంచే రాకపోకలు సాగిస్తూ ప్రమాదాలకు ఎదురెళ్తున్నారు. హైలెవల్ వంతెనలు నిర్మించి.. మా గోస తీర్చాలని మండల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. సమ స్యను తాత్కాలికంగా కాక శాశ్వతంగా పరిష్కరించే లా చర్యలు చేపట్టాలని ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపుతున్నాం

ఆలూరు, బోరిగాం, యాకర్‌పెల్లి తదితర గ్రా మాలకు వెళ్లే రోడ్లపై లోలెవెల్ వంతెనలతో వచ్చే వరదలతో ఏటా వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. హైలెవల్ వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రెండేళ్లుగా ప్రతిపాదనలు పంపిస్తున్నాం. వారి నుంచి ఆదేశాలు రాగానే చర్యలు చేపడుతాం.

– అంజనేశ్వర్, ఏఈ, ఆర్‌అండ్‌బీ

‘అభివృద్ధి ప్రదాత నిర్మల్ ఎమ్మెల్యే’


క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ పట్టణ అభివృద్ధికి రూ.57 కో ట్ల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మహే శ్వర్‌రెడ్డి అభివృద్ధి ప్రదాత అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు అన్నారు. బుధవారం స్థానిక గాంధీచౌక్‌లో మహేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు సుంకరి సాయి ఆధ్వర్యం లో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం నాయ కులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పట్టణ సుం దరీకరణ పేరిట నిధులు పక్కదారి పట్టించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుంకరి సాయి, టౌన్ ప్రధాన కార్యదర్శి గిల్లి విజయ్, గంగాధర్, పద్మాకర్, శ్రీరామోజు నరేశ్, గుండు, గవాస్కర్, ముప్పిడి రాకేశ్, మంచిర్యాల అజయ్, సుంకరి చరణ్, చిన్నయ్య పాల్గొన్నారు.

సమరయోధుడికి ఘన నివాళి


నివాళులర్పిస్తున్న సాహితీవేత్తలు

నిర్మల్‌ఖిల్లా: స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న జిల్లా వాసి, కమ్యూనిస్టు యోధుడు ముడుసు ఎల్లయ్య వర్ధంతిని బుధవారం జిల్లాకేంద్రంలో మానస సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ అధ్య క్షుడు తుమ్మల దేవరావు మాట్లాడుతూ నిజాం రాజుకు వ్యతిరేకంగా జరిగిన సాయిధ పోరాటంలో పాల్గొని దశాబ్దాలపాటు అజ్ఞాత జీవితం గడిపారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు నేరెళ్ల హనుమంతు, అబ్బిడి రాజేశ్వర్, డాక్టర్ వేణుగోపా లకృష్ణ, ముడుసు సత్యనారాయణ, కుమ్మరి నాగారం, పోలీస్ భీమేశ్, రాజారావు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

కవులకు సన్మానం

జిల్లాకేంద్రంలోని దామెర సాహితీ క్షేత్రంలో రాష్ట్ర స్థాయి కీర్తి పురస్కారాలు స్వీకరించిన ఇద్దరు కవు లను సన్మానించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుంచి సాహితీ పురస్కారాలు స్వీకరించిన మునిమడుగుల రాజారావు, తుమ్మల దేవరావును నిర్మల్ సాహితీ మిత్రమండలి ఆధ్వ ర్యంలో సన్మానించారు. వారు జిల్లా కీర్తిని మరింత ఇనుమడింపజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కవులు డాక్టర్ దామెర రాములు, కృష్ణంరాజు, నేరెళ్ల హనుమంతు, అబ్బిడి రాజేశ్వర్, వేణుగోపాలకృష్ణ, భీమేష్, నాగారం తదితరులు పాల్గొన్నారు.

26న పోషకుల సమావేశం

లోకేశ్వరం: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఈనెల 26న శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే పోషకుల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరవాలని ప్రిన్సిపాల్ గౌతమ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే గ్రామా లకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు అధ్యాపకులు ఆహ్వానం అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల పురోగతి తెలుపుతారని వివరించారు.

ఇళ్ల పనులు వేగవంతం చేయాలి


మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి దయానంద్

లోకేశ్వరం: గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణ పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యే కాధికారి దయానంద్ అన్నారు. బుధవారం మండ లకేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపా ధిహామీ సిబ్బందికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దయానంద్ మాట్లాడుతూ గ్రామపంచా యతీల్లో ఇంటి పన్నులను వసూలు చేయాల న్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతూ ప్రజలు ఉపాధి పనులకు వచ్చేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. ఎంపీడీవో సోలమాన్‌రాజ్, ఎంపీవో సురేశ్‌చందర్‌గౌడ్, ఏపీవో అనిల్ ఉన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలన

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మండల ప్రత్యేకాధికారి జీవరత్నం పరిశీలించారు. నిబంధ నల మేరకు ఇళ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారు లకు సూచించారు. ఎంపీడీవో రత్నాకర్‌రావు, హౌసింగ్ ఏఈ ఖయ్యూమ్, తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ వినియోగంపై జరిమానా


జరిమానా రశీదు ఇస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఖానాపూర్: పాలిథీన్ కవర్లను వినియోగిస్తున్న ప ట్టణంలోని పలు దుకాణాల యజమానులకు బు ధ వారం మున్సిపల్ సిబ్బంది జరిమానాలు వి ధిం చారు. మున్సిపల్ కమిషనర్ సుందర్‌సింగ్ ఆదే శాల మేరకు పలు దుకాణాల్లో తనిఖీలు చేసి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నట్లు సిబ్బంది పేర్కొ న్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోశెట్టి, సిబ్బంది చేత న్, శంకర్, నరేందర్, నాగరాజు తదితరులున్నారు.

దుర్గాదేవి.. నమోస్తుతే


లోకేశ్వరం: రాజురాలో పూజలు చేస్తున్న భక్తులు


దస్తురాబాద్‌లో భక్తులకు హారతి ఇస్తున్న అర్చకుడు


ఖానాపూర్ : మస్కాపూర్‌లో దీపాలంకరణ


భైంసారూరల్: వానల్‌పాడ్‌లో దుర్గమ్మ వద్ద పూజలు చేస్తున్న భక్తులు


లక్ష్మణచాంద: ధర్మారంలో మండపం వద్ద భక్తులు


నిర్మల్‌లోని శాంతినగర్‌లో..

ఖానాపూర్/లక్ష్మణచాంద/భైంసారూరల్/లోకేశ్వ రం/దస్తురాబాద్/నిర్మల్‌టౌన్: జిల్లాలో దేవీ శరన్న వరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడోరోజైన బుధవారం భక్తులు అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పలు రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. భైంసారూరల్ మండలంలోని వానల్‌పాడ్‌లో ఎ ల్లమ్మగుట్టపై వెలిసిన స్వయంభు దుర్గమ్మ వద్ద భక్తుల సందడి కనిపించింది. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి దర్శనానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. జిల్లాకేంద్రంలోని శాంతినగర్ జర్నలిస్ట్ కాలనీలోని సంఘ భవనంలో దుర్గామాత మండపం వద్ద అమ్మవారికి 108 రకాల నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ


భైంసారూరల్: దేగాంలో ..


నిర్మల్‌రూరల్ మండలం లంగ్డాపూర్‌లో బతుకమ్మల వద్ద రూరల్ సీఐ కృష్ణ, సిబ్బంది, తదితరులు


కుభీర్‌లో బతుకమ్మలతో విద్యార్థులు


తానూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


లక్ష్మణచాందలో..

కుభీర్: మండలకేంద్రంలోని తపస్వీ, వివేకానంద డిగ్రీ కళాశాలల్లో బుధవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు బతు కమ్మ పాటలపై ఆడిపాడారు. అనంతరం సమీపం లోని వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాళ్లు సంధ్యారాణి, సట్ల రవి, అధ్యాపకులు మౌనిక, కె.రవి, లక్ష్మణ్, శ్రీనివాస్, దత్తాత్రి, పోశెట్టి, విలాస్, రాజు తదితరులు ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని దేగాం, వానల్‌పాడ్ గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం బతు కమ్మ సంబరాలు నిర్వహించారు. ఎస్పీ జానకీష ర్మిల ఆదేశాల మేరకు పోలీసులు, మహిళలు బతుక మ్మల వద్ద కోలాటం వేస్తూ సందడిగా గడిపారు. సీఐ నైలు, ఎస్సై శంకర్, మహిళా పోలీసులు, మహి ళలు పాల్గొన్నారు.

1930కి ఫిర్యాదు చేయాలి

నిర్మల్‌టౌన్: సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉం డాలని నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ అన్నారు. కమ్యూ నిటీ బతుకమ్మ ప్రోగ్రాంలో భాగంగా నిర్మల్‌రూరల్ మండలం లంగ్డాపూర్ గ్రామంలో పోలీసుల ఆధ్వ ర్యంలో కమ్యూనిటీ బతుకమ్మ వేడుకలు నిర్వహిం చారు. ఈసందర్భంగా గ్రామస్తులతో కలిసి బతుక మ్మల వద్ద ఆడిపాడారు. అనంతరం సైబర్ మోసా లను వివరించారు. రూరల్ ఎస్సై లింబాద్రి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని పద్మావతినగర్ కాలనీలో ఏఆర్‌ఎస్ జూనియర్ కళాశాల వద్ద బతుకమ్మ వేడు కలు నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు, ఎస్సై జ్యోతిర్మయి, సిబ్బంది బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం గోదావరిలో బతుకమ్మ నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేశ్ నాయక్ తదితరులు ఉన్నారు.

తానూరు: మండలకేంద్రంలోని శ్రీస్వశక్తి భవనం ఆవరణలో మండల సమ్మాఖ్య ఆధ్వర్యంలో బుధ వారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. అద నపు డీఆర్డీవో చరణ్ గౌరమ్మకు పూజలు చేసి కార్య క్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను చెరువుల వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. డీపీ ఎం మారుతి, ఏపీఎం సులోచన, సీసీలు భోజన్న, సవిత, సరస్వతి, దత్తాత్రి, శ్రీనివాస్, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంలో బుధవారం నిర్వ హించిన బతుకమ్మ సంబురాల్లో మహిళా కానిస్టేబ ళ్లు పాల్గొన్నారు. మహిళలు తదితరులున్నారు.

ఆకొండపేటలో వైద్యశిబిరం


ఆకొండపేటలో వైద్యసిబ్బంది..

దస్తురాబాద్:మండలంలోని ఆకొండపేటలో బుధ వారం దస్తురాబాద్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యా ధికారి నాగరాజు మాట్లాడుతూ పరిసరాల పరిశు భ్రత పాటిస్తూ తాజా ఆహారం, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని సూచించారు. పలువురికి వైద్యపరీక్షలు చేశారు. ముగ్గురు జ్వరం, 26మంది దగ్గు, జలుబుతో బాధపడుతున్నట్లు గుర్తించి వైద్యం అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ కన్నయ్య, హెల్త్ అసిస్టెంట్ మల్లేశం, సిబ్బంది గం గామణి, గోదావరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వద్దు

ఖానాపూర్: వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం గా వ్యవహరించకుండా రోడ్లు, డ్రెయినేజీలను శు భ్రంగా ఉంచాలని ఎంపీడీవో రత్నాకర్‌రావు సిబ్బం దిని ఆదేశించారు. బుధవారం మండలంలోని బాద నకుర్తి గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పిచ్చిమొక్కలు తొల గించి, వీధి దీపాలు వెలిగేలా చూడాలని సూచిం చారు. కార్యదర్శి సురేందర్, సిబ్బంది ఉన్నారు.

వాహనదారుడా.. జర పైలం



లోకేశ్వరం: మండలంలోని రాజూర గ్రామం నుంచి లోకేశ్వరం వెళ్లే రోడ్డు మార్గంలో భాగాపూర్ శివారులో చెరువు సమీపంలో కల్వర్టుకు ఒకేచోట రెండు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులకు ముప్పు పొంచి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

‘అక్రమ రవాణా అరికట్టండి’

కుంటాల: కుంటాలలోని అటవీ ప్రాంతానికి వెళ్లే మార్గంలో కందకం నుంచి అనుమతుల్లేకుండా తర లిస్తున్న ఇసుక రవాణాను అరికట్టాలని కోరుతూ రైతులు బుధవారం తహసీల్దార్ కమల్‌సింగ్‌కు విన తిపత్రం అందించారు. ఇసుక తవ్వకాలతో గుంత లు ఏర్పడి పశువులకు, పొలాలకు వెళ్లే రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. రైతులు ప్యాదరి రమేశ్, చిప్ప గజానంద్, జక్కుల పండరి, గజ్జారాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

‘కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం’

కుంటాల: వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరి హారం అందించి బాధిత రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త కిరణ్ కొమ్రేవార్ ఆరోపించారు. బుధవారం మండలంలోని లింబా (కె)లో వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలిం చారు. బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కుంటాల, కుభీర్ మండలాల మండల కన్వీనర్లు, పడకంటి దత్తాద్రి, వెన్నెల అనిల్, నాయకులు మెల్ల సాయి, రవి, శ్రీనివాస్, విఠల్, చిన్నన్న ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

గాజుల వేడుకలు

భైంసారూరల్: మండలంలోని చుచుంద్‌లో దుర్గా దేవి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మహి ళలు ఒకరికొకరు గాజులు వేసుకున్నారు. వాయి నాలు ఇచ్చిపుచ్చుకున్నారు. బీజేపీ మండల అధ్య క్షురాలు సుష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రా మంలో బుధవారం గాజుల వేడుక నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఒకరికొకరు గాజులు వేసుకుని గోరింటాకు పెట్టుకున్నారు.

ఆలయంలో పూజలు

బాసర: బాసర సరస్వతి అమ్మవారిని బీఆర్‌ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయకర్త చైతన్య కిర ణ్‌కుమార్ దంపతులు దర్శించుకున్నారు. అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మండలాధ్య క్షుడు శ్యామ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభిషేకం

దస్తురాబాద్: మండ లంలోని మున్యాల త ండాలో బుధవారం జగదాంబ అమ్మవా రి కి గ్రామస్తులు, భ వానీదీక్షాపరులు గం గనీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం అ మ్మవారికి ప్రత్యేక పూ జలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఉన్నారు.